ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే కార్యక్రమం

సంక్షేమ బోర్డులో వేల కోట్ల రూపాయల నగదును భవన నిర్మాణ కార్మికులకి కేటాయించాలి... సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్

జగ్గయ్యపేట మే 01 (నేటి మనదేశమ్ ప్రతినిధి) : జగ్గయ్యపేట పట్టణంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు మేడే జెండా ఆవిష్కరణ లో అధ్యక్షత వహించడం జరిగింది.మొదట జై సంతోషీ మాత గ్యాస్ కంపెనీ కార్మికులు ఏఐటియుసి ఎర్ర జెండా ను ఎగ్గర వేయడం జరిగింది.పాత వెంకటేశ్వర స్వామి గుడి వద్ద గల ఏఐటియుసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ ముందు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ యూనియన్ ఎర్ర జెండాను ఎగురవేశారు.అనంతరం జగ్గయ్యపేట పట్టణం ప్రధాన వీధులు వెంట ఏఐటియుసి అనుభంధాల కార్మిక సంఘాల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏఐటియుసి జెండాలను పూనుకొని,దప్పు చప్పుళ్లతో బారీ ఎత్తున ర్యాలిని నిర్వహించి మున్సిపల్ కూడలిలో మున్సిపల్ రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికుల జెండా ను ఆవిష్కరించడం జరిగింది.ఆర్.టి.సి డిపో వద్ద పిల్లలమర్రి భవన్ వద్ద రోడ్డు పై గల డిడైడర్ నందు గతంలో జగ్గయ్యపేట నియోజకవర్గ మంత్రిగా రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పోషించిన మొట్టమొదటి సిపిఐ పార్టీ శాసనసభ్యులైన పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారి గుర్తుగాను,సీనియర్ సిపిఐ పార్టీ పట్టణ నాయకులు కామ్రేడ్ షేక్ మన్సూర్ గారి గుర్తుగా జెండా ను ఆవిష్కరించడం జరిగింది.అనంతరం ఆర్.టి.సి డిపో సెంటర్లో వద్ద గల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్,కార్పెంటర్ వర్కర్స్ యూనియన్,పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీసు ల ముందు ఏఐటియుసి జెండాను ఆ సంఘాల అధ్యక్షులు ఎగ్గర వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ను నిర్వర్యం చేసే కుట్రాలు మంచిది కాదాని ఆయన తెలియజేశారు.అనంతరం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తిరిగి ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో మాట్లాడామని ఆయన అన్నారు.త్వరలో మౌలిక సదుపాయాలు కల్పించి డిమ్డ్ గృహాలను ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, సిపిఐ పార్టీ పట్టణ నాయకులు షేక్ అసదుల్లా, భోగ్యం నాగులు,మెటికల శ్రీనివాసరావు, షేక్ కరీం, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు మాశెట్టి రమేష్,ఏఐవైయస్ రాష్ట్ర కార్యదర్శి పరుచూరి రాజేంద్ర, జిల్లా అధ్యక్షులు కరిసే మధు, జిల్లా కార్యదర్శి లంకా గోవిందరాజులు,ఏఐటియుసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్, కార్యదర్శి చేమల శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు కర్ర జోజి, కోశాధికారి వీర్ల శ్రీనివాసరావు,పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గోగుల సీతారాములు, కార్యదర్శి కటికల రవికుమార్, కోశాధికారి అప్పురం వీరన్న, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బానాల శ్రీనివాసాచారి, కార్యదర్శి తరుమణి బ్రహ్మం, గ్యాస్ కంపెనీ యూనియన్ అధ్యక్షులు యేసు, కార్యదర్శి కనకయ్య, మున్సిపల్ రెగ్యులర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మస్తాన్, కాంట్రాక్టు కార్మికుల అధ్యక్షులు ఉప్పల వాసు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో ఘనంగా మేడే వేడుకలు...

మచిలీపట్నం మే 01 (నేటి మనదేశమ్ ప్రతినిధి) : మచిలీపట్నం టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 16వ డివిజన్ ఐదు రోడ్డు సెంటర్ లోను మరియు నవచైతన్య మచిలీపట్నం ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. చికాగో నగరంలో శ్రామికుల శ్రమదోపిడి నియంత్రణ కోసం ప్రాణాలర్పించిన కామ్రేడ్స్ కి నివాళు లర్పించారు. రెండు యూనియన్ల గౌరవ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మరియు మచిలీపట్నం టౌన్ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు ఎల్బిసి విజ్ఞాంత డెవలప్మెంట్ ఆఫీసర్ పేర్ని సుబ్రహ్మణ్యం పెట్రోల్ బంక్ యజమాని రమేష్, ఎమరాల్డ్ బ్యాటరీ ఏజెంట్ రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మచిలీపట్నం టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 55 మంది మెకానికులకు గుర్తింపు కార్డులను లంకిశెట్టి బాలాజీ అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కొల్లా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ త్వరలోనే ప్రభుత్వ పరంగా అర్హులైన మెకానికులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, ఇన్సూరెన్స్ అందించడానికి రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. 10 లక్షల మంది మెకానికులు ఉన్న ఆంధ్రప్రదేశ్లో మెకానికల్ సంక్షేమం కోసం రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సుబ్బారావు కోరారు. చలరాస్తా సెంటర్లో జరిగిన ఆటో యూనియన్ వర్కర్ల సమావేశంలో లంకిశెట్టి బాలాజీ, ట్రాఫిక్ ఎస్.ఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నిదానంగా డ్రైవింగ్ చేయాలని, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, ఇన్సూరెన్స్ ఫోర్సులో ఉండాలని, అపరిచితుల నుండి వాహనాలు కొనుగోలు చేయకూడదని తెలియజేశారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం చట్టరీత్యా చేల్లదని తెలియజేశారు. ఆటో యూనియన్ అధ్యక్షులు నాగరాజు కార్యదర్శి పిట్టు భాగ్యారావు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎర్రజెండాను లంకిశెట్టి బాలాజీ ఆవిష్కరించారు. అనంతరం మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో మజ్జంపల్లి వీర వెంకట రామాంజనేయులు బాబు ఆడేపల్లి రమేష్ ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణం

మచిలీపట్నం మే 01 (నేటి మనదేశమ్ ప్రతినిధి) : ఆంధ్ర రాష్ట్రం మద్రాస్ నుంచి విడిపోయాక అనంతరం హైదరాబాద్ రాజధానిగా పరిపాలన సాగించామని, అయితే 2014లో రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి రాజధాని లేకపోవడంతో రాష్ట్రానికి భౌగోళికంగా మధ్యలో రాజధాని నిర్మాణం నిర్మించాలనే లక్ష్యంతో కృష్ణా గుంటూరు జిల్లాల మధ్య రాజధాని నిర్మాణానికి అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేత శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అయితే తర్వాత వచ్చిన ప్రభుత్వం వారి స్వార్థ ప్రయోజనాల కోసం రాజధాని నిర్మాణాన్ని విస్మరించిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో రాజధాని నిర్మాణానికి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, అదేవిధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజధాని పునర్నిర్మాణానికి అడుగులు ముందుకు చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి దేశ ప్రధాని రేపు శుక్రవారం అమరావతికి రానున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రాజధాని నిర్మాణాన్ని అమరావతిలో చేపట్టారని, రాజధాని నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు. చరిత్రలో నిలిచిపోనున్న ఈ కార్యక్రమానికి ప్రతి ఇంటి నుంచి ఒకరు హాజరై దేశ ప్రధానికి స్వాగతం పలకాలని కోరారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అంగన్వెడ్వాం కలిగిన వారికి రూ.6 వేలు, దివ్యాంగుల సమస్యలతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛను సకాలంలో అందిస్తూ ఆర్థికంగా అండగా ఉంటుందన్నారు. నెలలో మొదటి తేదీనే లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్ అందించి వారి కళ్ళల్లో సంతోషాన్ని నింపుతోందని, పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వారి ఆనందాన్ని ఆస్వాదిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితరులు మంత్రితో పాటు ఉన్నారు.

సింహాచలం ఘటన దురదృష్టకరం

: కొనకళ్ళ నారాయణ రావు

మచిలీపట్నం మే 01 (నేటి మనదేశమ్ ప్రతినిధి) : సింహాచలం చందనోత్సవంలో గోడ కూలి 8 మంది భక్తులు మృతిచెందిన ఘటన దురదృష్టకరమని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మరియు కృష్ణాజిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వర్షాల కారణంగానే గోడ కూలి ఘటన జరిగిందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన అధికారులను విజ్ఞప్తి చేశారు

కృష్ణ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన మాజీ మంత్రి లినెట్టెం రఘురాం

మచిలీపట్నం మే 01 (నేటి మనదేశమ్ ప్రతినిధి) : మర్యాదపూర్వకంగా కలిసి కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వేమల శివాజీ, కృష్ణాజిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్, తెలుగు రైతు మచిలీపట్నం టౌన్ సెకరెటరీ బడే రమణ కలిసి సత్కరించుకోవడం జరిగింది. కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అనేక సేవలు చేసిన రఘురాం ని తెలుగుదేశం పార్టీ తగిన గుర్తింపు ఇచ్చిందన్నారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకులుగా తెలుగుదేశం పార్టీ తీర్చి దిద్దుతుందని ప్రతి ఒక్క కార్యకర్త నాయకులని తెలుగుదేశం పార్టీ గుర్తిస్తుందని అన్నారు.

అమరావతి రాజధాని నిర్మాణంతో బావితరాలకు బంగారు భవిష్యత్

ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మరియు కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు.

మచిలీపట్నం మే 01 (నేటి మనదేశమ్ ప్రతినిధి) : గత వైసిపి ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అమరావతి 2.0కు శ్రీకారం చుట్టిందని, అంతర్జాతీయ స్థాయిలో రాజధాని నిర్మించాలనే ధృఢసంకల్పంతో ఉన్నామని కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు గారు ఓ ప్రకటన లో తెలియచేయడం అయ్యింది.. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... లి తేది 02.05.2025న సాయంత్రం భారత ప్రధానమంత్రి గౌరవనీయులు శ్రీ నరేంద్ర మోడీ గారు రూ. 43 వేల కోట్ల పనులకు ప్రారంభోత్సవం చేయనున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయి లి ప్రజా రాజధాని అమరావతి పూర్తయితే 175 నియోజకవర్గములా యువతకు ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతుంది. మోదీ చేతుల మీదుగా జరిగే ప్రజా రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు అనుకున్న లక్ష్యం ప్రకారం పూర్తైతే, ప్రపంచం గర్వించే రాజధానిని ప్రజలంతా చూస్తారు. లక్ష కోట్ల పనుల్లో సకాలంలో పూర్తి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకొంది. అమరావతి రాజధాని ఫలాలు పేద వర్గాలకు అంది వారు సంతోషంగా జీవించేలా చేయాలన్నదే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచన అని తెలిపారు. రాజధాని నిర్మాణంతో పాటు రాష్ట్రంలోని 3 ప్రాంతాల సమానాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో ముందుకు వెళుతోంది. లి జగన్ తన ఐదేళ్ళ పాలనలో ఏపీ రాజధాని అమరావతిని కుప్పకూల్చి, ఎక్కడి పనులు అక్కడ ఆపేసి, రాజధాని నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు తెచ్చిన మెటరియల్ ను కూడా వైసిపి ఎంపీ, ఎమ్మెల్యేలు తమ అనుచరులతో దోపిడీ చేసి కాంట్రాక్టర్లను అక్కడ నుండి తన్ని తరిమెసి పైశాచికానందం చేసుకున్నాడు. జగన్ రెడ్డి తీసుకున్న 3 రాజధానుల నిర్ణయం కారణంగా పెట్టుబడులు గణనీయంగా పడిపోయి, రాష్ట్రవ్యాప్తంగా భూములు విలువ పడిపోవడం జరిగింది జగన్ రెడ్డి నిర్వాసం వల్ల 2 లక్షల కోట్ల రూపాయల విలువైన 130 పరిశ్రమలు, ప్రఖ్యాత వ్యాపార విద్యా సంస్థలు పొరుగు రాష్ట్రాలకు తరలి పోవడంతో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారని గుర్తు చేశారు. ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు అమరావతిలో రాజధాని నిర్మించడానికి మద్దతు తెలిపి, అధికారంలోకి వచ్చాక 3 రాజధానుల పేరుతో కుల చిచ్చు, ప్రాంతీయ చిచ్చు పెట్టి తన కుంభకోణాల నుండి ప్రజల దృష్టి మళ్ళించే కుట్ర చేశాడు. అక్కడి దళిత రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా దళితులపైనే ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయించి వారి చేతులకు బేడీలు వేసి జైళ్ళకు తరలించి హింసించాడు.

జగనర్ లో బడే ప్రభాకర్ కు ఘన సన్మానం



మచిలీపట్నం మే 01 (నేటి మనదేశమ్ ప్రతినిధి) : సీనియర్ జర్నలిస్ట్ , నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా)జాతీయ ఉపాధ్యక్షుడు 'పెన్ యూనియన్' నాయకుడు బడే ప్రభాకర్ ను రాజన్నెస్ స్టేట్ బికనీరులో ఇటీవల జరిగిన కార్యవర్గ సమావేశాల్లో ఘనంగా సన్మానించారు. అటు మీడియా రంగంలో, ఇటు సంఘపరంగా సామాజిక సేవలలో విశేష సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా ప్రభాకర్ ను ఎన్ యూ జే (ఐ) జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ, సెక్రటరీ జనరల్ త్రియుగ్ నారాయణ తివారీ, మహిళా కన్వీనర్ అభినయ నిషూయన్ చేతులమీదుగా రాజన్నెస్ సాంప్రదాయ రీతిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుశ్శాలువాలవాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాజన్నెస్ రాష్ట్ర సంఘ నాయకులు భవాని జోషీ, శ్యామ్ మారు, జాతీయ కార్యవర్గ సభ్యులు సింహోత్రి కృష్ణ ప్రసాద్, బద్దల సుమలత, గరికపాటి వెంకట సాంబశివ రావు(శివ), బీడీఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ను కలిసిన బండి రామకృష్ణ

మచిలీపట్నం మే 01 (నేటి మనదేశమ్ ప్రతినిధి) : జనసేన పార్టీ రాష్ట్ర రథసారథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ను కలిసి కృష్ణాజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా రైతులకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కొరకు కృషి చేయాలని పవన్ కళ్యాణ్ తెలిపారని రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు చేయూతనిస్తానని దీర్ఘకాలిక సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తేవాలని పవన్ కళ్యాణ్ సూచించినట్లు రామకృష్ణ తెలిపారు జనసేన పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా మీ అభీష్టులతో అధికారులను సమన్వయపరచుకొని అన్నదాతల సంక్షేమానికి కృషి చేస్తానని తనపై చూపిన ఆత్మీయత అభిమానం కలకాలం నిలవేలా అందరూ మెచ్చేలా నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పవన్ కళ్యాణ్ మాట ఇచ్చినట్టు బండి రామకృష్ణ తెలిపారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలుపుతానన్నారు. తన నియామకానికి సహకరించిన జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఉమ్మడి కృష్ణాజిల్లాలో టిడిపి బిజెపి జనసేన ప్రజా ప్రతినిధులకు కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

సిపిఐ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ..



విజయవాడ, మే 1 (నేటి మనదేశమ్ ప్రతినిధి) : సిపిఐ 58 డివిజన్లో మే డే సందర్భంగా నగర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ భాస్కర రావు సింగ్ నగర్ హెూమిమిన్ భవన్ వద్ద పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. డివిజన్లో పలువుర్లు కార్యదర్శి ఎన్. లక్ష్మీనారాయణ, ఎం. గురునారం, సిహెచ్. గురవయ్య, టి. బ్రహ్మాజీ, మహిళలు పార్టీ జెండాలను ఎగరవేశారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద 500 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, వి.నాగరాజు, ఎస్.కె. రహీమ్, కన్నమ్మ, సత్యమతి, రాజ్యలక్ష్మి ఎస్.కె. నాగూర్ బి, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణకు విరాళం అందజేత

విజయవాడ, మే 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):– శ్రీ దుర్గామల్లేశ్వరుల సన్నిధిలో అన్న ప్రసాదం వితరణ నిమిత్తం హైదరాబాద్ కు చెందిన శ్రీమతి జి.నాగ కుమారి లక్ష రూపాయలు విరాళం గురువారం దేవస్థానమునకు విచ్చేసి సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు, కుటుంబీకులకు శ్రీ అమ్మవారి దర్శనం, ఆశీర్వచనం ఏర్పాటు చేసి, చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

ప్రజల జీవితాల్లో తెలుగులు నింపడమే లక్ష్యంగా కూటమి పాలన

ప్రధాన మంత్రి నరేంద్రమోడికి ఘన స్వాగతం పలకాలి

విజయవాడ, మే 2 (నేటి మనదేశమ్ ప్రతినిధి):– రాష్ట్రంలోని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డెప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లది ఒకే ఆలోచన, ఒకటే మాటగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. గురువారం ఉదయం తూర్పు పరిధిలోని 12వ డివిజన్‌లో ఎమ్మెల్యే గద్దె లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి ఆయన స్వయంగా పెన్షన్ సొమ్మును స్థానిక కార్పొరేటర్ పొట్టూరి సాయిబాబుతో కలిసి అంద చేశారు. ఎమ్మెల్యే రామమోహన్ మాట్లాడుతూ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని చెప్పారు. వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సంవత్సరానికి రూ.250 చొప్పున పింఛను మొత్తాన్ని పెంచి ప్రజలను మోసం చేశాడని అన్నారు.

JM FINANCIAL

JM ఫైనాన్షియల్ అసెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ గుర్తింపు నెం. U67190MH2007PLC174287
రిజిస్టర్డ్ ఆఫీస్: 7వ అంతస్తు, సిద్ధివినాయక్ టవర్స్, అత్మారామ్ మంజాజీ మార్గ్, ప్రభాదేవి, ముంబాయి - 400 025
అధికృత అధికారి : సిద్ధార్థ పిల్లి, ఇ-మెయిల్ : queries.arc@jmfl.com
ఫోన్ : 022 6224 1661, వెబ్‌సైట్ : jmfinancialarc.com

స్థిరాస్తులు మరియు చర ఆస్తుల అమ్మకానికి నోటీసు (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క నియమం 8(6), నియమం 6(2) మరియు నియమం 9(1) యొక్క నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటర్స్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 ("SARFAESI చట్టం) లోని నియమాలు 8(6) నిబంధన, నియమాలు 6(2) నిబంధన మరియు నియమాలు 9(1) నిబంధనతో చదవబడిన అర్థాన్ని అనుసరించి స్థిరాస్తులు మరియు భద్రత ఆస్తి వివరణ ("ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు") కింద స్థిరాస్తులు మరియు చరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.

సెక్యూరిటీ ప్రయోజనం మరియు ముఖ్యమైన మిస్టర్ **మల్లారాల సాంబశివరావు** ("రుణగ్రహీత"), **మల్లారాల లీలావతి & నళ్ళ బాబూ కుమారి** ("సహ-రుణగ్రహీతలు") నోటీసు అమ్మకానికి. JM ఫైనాన్షియల్ అసెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెనీకి తనఖా పెట్టబడింది/వస్తువు చెల్లించబడిన క్రింద బకాయిలు స్థిరాస్తులు రుణదాత 2022 జనవరి నృపతులమైన్న ట్రస్ట్ ("రుణదాత్రి ట్రస్టీలు"). JMFARC యొక్క అధికృత అధికారి 10.12.2024న పేర్కొన్న అమ్మకపు భౌతిక స్వాధీనం చేసుకున్నారు మరియు **11.06.2025** న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య, **HL/0219/H/13/000033** నెంబరు గల లోన్ ఖాతా బకాయిలు రికవరీ కోసం "ఉన్న చోట ఉన్నట్లుగా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏమి ఉన్న అన్నిత ఉన్నది ఉన్నట్లుగా" ప్రాతిపదికన బహిరంగంగా వేలం. 02.04.2022 నాటికి **₹15,867/- వడ్డీతో సహా రూ. 50,29,911.17** (రూపాయలు యాభై లక్షల ఇరవై తొమ్మిది వేల తొమ్మిది వందల పదిహేడు మాత్రమే) సెక్యూరిటీ క్రెడిటర్లు వసూలు చేసిన వరకు (పూనమవల్ల ఫైనాన్షియల్ లిమిటెడ్ (గతంలో మాక్సెస్ ఫైనాన్షియల్ లిమిటెడ్ మరియు మిటెక్) ద్వారా క్రింద ఇవ్వబడిన పట్టికలో పేర్కొన్న అమ్మకపు కేటాయింపుతో రుణదాతకు. ఒప్పందం రేటు మధ్య మరియు రుణగ్రహీత/సహ-రుణగ్రహీతకు సంబంధించి తనఖా చెల్లింపు తేదీ వరకు (ఖర్చుతో వరకు చేసిన రికవరీలను తగ్గించడం) బకాయి చెల్లించాల్సిన అర్హులు, అర్హులు, ఛార్జీలు మరియు వాటితో సహా) వసూలు చేసే వరకు. సెక్యూర్డ్ స్థిర మరియు చర ఆస్తుల వివరణ. వాటి లిమిట్స్ మరియు ఎస్క్రో మరి డిపాజిట్, క్రింద ఇవ్వబడిన పట్టికలో పేర్కొనబడింది:

సెక్యూర్డ్ స్థిర మరియు చర ఆస్తుల వివరణ (రుణ ఖాతా సంఖ్య HL/0219/H/13/000033)	విభజించబడిన, పేర్కొనబడిన మరియు విభజించబడిన వాటా కలిగిన తనఖా ఆస్తి కన్స్ట్రక్షన్ (అగారం) 59 చదరం లేదా 49.33 కి.మీ. ఎత్తైన స్థలం 592.08 చదరం లేదా 495.03 చదరపు. స్థలం బిల్ట్ టైప్ హౌస్ ఇల్లు టౌన్ నెం. 5-25- 65, జనరేషన్ నెం. 81768, ఇది 3వ ఫ్లోర్, బ్రాడ్‌షీట్, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా తాడ్రా, గుంటూరు సిటీ, గుంటూరు మరియు మరియు సబ్ రిజిస్ట్రార్ పేపర్ నంబర్లతో, నమ్మి నెం. 2316, 254, బ్లాక్ నెం. 4, పాత వార్డు నెం. 2, కొత్త వార్డ్ నెం. 3, టిటికి సెలవుపై : తూర్పు: ఈ ఆస్తి గోడ దాయరాజా కోటేశ్వర రావు ఆస్తి మరియు షెడ్యూల్ ఆస్తి మధ్య -105 అడుగులు, దక్షిణం: బ్రాడ్‌షీట్ 36 వైపు రోడ్డు - 52'-9", పడమర : పాలూరి వెంకటేశ్వర రావు మరియు ఖరారుల గోడ-105 అడుగులు, ఉత్తరం: కెంచంరంపాటి జ్యోతి మరియు షెడ్యూల్ ఆస్తి మధ్య - 48'-9" మరియు షెడ్యూల్ బి - ముసుకు పడకల గల యూనిట్ నెం.403, సత్యమ్మలోగిలి యూనిట్ నుండి. గుంటూరులో : తూర్పు: ఖమీన్ బిన్ ప్రైవ్. దక్షిణం: కారిడార్, కర్ణ్ మరియు ఖమీన్ బిన్ ప్రైవ్., పడమర: ఖమీన్ బిన్ ప్రైవ్, ఉత్తరం: ఖమీన్ బిన్ ప్రైవ్. ఈ నాలుగు సరిహద్దులలోపల 1529 చదరం అన్క్లైడెడ్, క్లియర్ ఏరియా యూనిట్ సెల్లారాల తిరిగిలు మరియు సెల్లారాల మధ్యభాగప